సదర్ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్

గొల్ల, కురుమల సంక్షేమానికి

ప్రాధాన్యత కల్పించాలి

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
యాదవులు అన్ని రంగాల్లో
బలోపేతం కావాలి
షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

మొయినాబాద్, నవంబర్ 7 : యాదవులు నిర్వహించే సదర్ ఉత్సవాల కోసం రూ.100 కోట్లు కేటాయించాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి మొయినాబాద్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మొయినాబాద్ ఆధ్వర్యంలో మొదటి సారిగా సదర్ సమ్మేళనం నిర్వహించడంతో చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్, సుందరేశ్వరస్వామి ఆలయ అర్చకులు సురేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దున్నపోతులను ఊరేగించడంతో పాటు కాశీనాథ్ మైదానంలో దున్నపోతుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం సంతోషకరమని, ప్రభుత్వం రూ.1.50 కోట్లు కోటాయిస్తామని చెప్పడంలో యాదవుల్లో సంతృప్తి లేదని అన్నారు. రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నేతలు శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహేశ్వరం బీజేపీ ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ సామ మాధవరెడ్డి, బీజేపీ కార్యవర్గ సభ్యులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, అఖిల భారత యాదవ మహాసభ ప్రధానకార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌యాదవ్, రాష్ట్ర నాయకులు సుధాకర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, స్వామియాదవ్, నవీన్‌యాదవ్, జగ్గుయాదవ్, జిల్లా అధ్యక్షుడు జగదీశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు యాదగిరియాదవ్, రవీందర్‌యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్, మండల అధ్యక్షుడు చెన్నయ్యయాదవ్, జిల్లా కార్యదర్శి రాజుయాదవ్, నిర్వాహకులు సుధీర్‌యాదవ్, అశోక్‌యాదవ్, రవియాదవ్, మహేందర్‌యాదవ్, సురేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మహేందర్‌ముదిరాజ్, రవియాదవ్ పాల్గొన్నారు.

పదకొండు దాటినా పత్తాలేరు

సమయపాలన పాటించని వైద్యులు
వైద్యం కోసం రోగుల నిరీక్షణ
సీహెచ్‌సీగా మారినా తీరు మారలే..
కొరవడిన వైద్యాధికారుల పర్యవేక్షణ

పదకొండు గంటలకు ఖాళీగా దర్శనమిస్తున్న వైద్యుల కుర్చీలు

వైద్యుల కోసం ఎదురు చూస్తున్న రోగులు

యాచారం, నవంబర్7: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీగా పేరు మారిందే తప్ప.. వైద్య సేవలు, వైద్యుల తీరు మాత్రం అస్సలు మారడంలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ కావడంతో దవాఖాన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆదీనంలోకి వెళ్లింది. ముఖ్యంగా వైద్యులు సమయపాలన పాటించకపోవడం, రోగులు వైద్యుల కోసం గంటల తరబడి ఎదురుచూడటం ఇక్కడ నిత్యం కొనసాగుతుంది. ఉదయం పదినుంచి పదకొండు గంటల దాక.. డాక్టర్లు దవాఖానకు రాకపోవడం, మధ్యాహ్నం రెండు దాటగానే తిరిగి బయలు దేరడం ఇక్కడి వైద్యులకు ఆనవాయితీగా మారింది. దవాఖానాపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపణ. గురువారం సైతం పదిన్నర దాటినా వైద్యులు రాకపోవడం గమనార్హం. వైద్యుల కోసం రోగులు గంటల తరబడి ఎదురుచూశారు. వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఖాళీగా డాక్టర్ల కుర్చీలు..

ఉదయం పదిన్నర దాటినా దవాఖానలో విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు పత్తాలేకపోవడం గమనార్హం. రోగులు వరుస క్రమంలో కూర్చొని వైద్యం కోసం ఎదురు చూస్తుండగా, వైద్యుల కుర్చీలు మాత్రం పదిన్నర గంటలకు సైతం ఖాళీగా దర్శనమించాయి. సాయంత్రం పూట దవాఖానలో స్టాఫ్ నర్సు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని, ఎమర్జెన్సీ కేసులన్నీ ఇబ్రహీంపట్నానికి తరలిస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు సమయపాలన పాటించకపోవడంతో సరైన వైద్యం అందడం లేదని ఆరోపిస్తున్నారు. మరికొంత మంది ప్రైవేటు దవాఖానకు వెళ్తున్నట్లు పేర్కొంటున్నారు.

సమయపాలన లేదు..

పీహెచ్‌సీ నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)గా మారినా వైద్య విధానంలో ఏమాత్రం మార్పు రాలేదు. రోగులకు మెరుగైన వైద్యం, ఆధునిక పరికరాలు, 24గంటల వైద్య సేవలు అందుతాయనుకుంటే.. దానికి విరుద్ధంగా వైద్యులు సమయపాలన పాటించకపోవడం బాధకరమని పేర్కొంటున్నారు. వైద్యాధికారితో పాటు దంత, కంటి, ఆయూష్, ఓపీ, గైనకాలజిస్టు డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండాలి. కానీ ఇక్కడ ఎప్పుడు ఎవరు ఉంటారో తెలియదు.

శిథిలావస్థ భవనంలోనే..

దవాఖాన నేడు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికే పైకప్పు పెచ్చులూడిపోయి సీకులు తేలాయి. నూతన భవన నిర్మాణానికి గత ప్రభుత్వం శంకుస్థాపన చేసినప్పటికీ ప్రస్తుతం అది శిలాఫలకానికే పరిమితమైంది. ప్రభుత్వం స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

పదిన్నరదాటినా ఖాళీ కుర్చీలే..

ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహించే వైద్యులు ఏమాత్రం సమయపాలన పాటించడంలేదు. పదిన్నర దాటినా రాకపోవడం, రెండున్నర కాకుముందే తిరిగి వెళ్లిపోవడం జరుగుతుంది. ఎవరైనా అధికారులు తనిఖీలు చేస్తే కొన్ని రోజులు బాగానే ఉన్న తిరిగి మళ్లీ పాత పద్ధతినే కొనసాగిస్తారు. వైద్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి మెరుగైన వైద్య సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

- రాంరెడ్డి, మొగుళ్ల వంపు-యాచారం

వైద్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహించే వైద్యులు సమయపాలన పాటించాలి. ఎమర్జెన్సీ సేవలు రెఫర్ చేయకుండా ఇక్కడే చికిత్స చేయాలి. రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులను అందుబాటులో ఉంచాలి. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలి.

- భూతరాజు నాగరాజు, యాచారం

దేవుళ్ల విగ్రహాలపై దాడులు

సిగ్గుచేటు

షాబాద్, నవంబర్ 7: హిందూ దేవుళ్లపై దాడులు అరికట్టడంలో ప్రభుత్వం, పోలీస్ శాఖ విఫలమైందని బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేశ్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం మరువక ముందే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో నవగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వారం రోజుల వ్యవధిలో ఇలా దాడులు జరగడం వెనక ఆంతర్యం ఏమిటని, హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా, హిందువులను రెచ్చగొట్టే విధంగా, హిందూ దేవుళ్ల పైనే ఈ దాడి ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. మతిస్థిమితం లేని వాళ్లు పగులగొట్టారని పోలీసులు స్టేట్‌మెంట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. నిందితులు ఎంతటి వారైనా వారిని మీడియా ముందుకు తీసుకురావాలన్నారు. దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి, పోలీస్‌శాఖ అధికారులు పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. వరుసగా హిందూ దేవుళ్లపై దాడులు జరుగుతున్నా సర్కార్ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 7: షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఉదయం 11 నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం ఉష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి నెల ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా 9959226287 ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

కుటుంబ సర్వేకు సహకరించాలి

కడ్తాల్: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న అధికారులు, పాల్గొన్న నాయకులు

కడ్తాల్, నవంబర్ 7: అధికారులు చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో అధికారులతో కలిసి, ఇంటింటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అంశాలపై సేకరణ కోసం నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు కుటుంబ వివరాలను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నందివర్ధన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ కోప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు శ్రీను, భరత్‌కుమార్, రమేశ్, మహబూబ్ అలీ, మహేశ్, కృష్ణ, వెంకటేశ్, చెన్నయ్య పాల్గొన్నారు.

ఆమనగల్లులో

ఆమనగల్లు : సమగ్ర కుటుంబ సర్వే ఆమనగల్లు మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలో కొనసాగుతున్నది. ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేస్తూ ఇండ్లకు స్టిక్కరింగ్ వేస్తున్నారు. ఈ సర్వేను మండల అధికారులు పర్యవేక్షిస్తూ తగు సలహాలు సూచనలు చేస్తూ సర్వేకు సహకరించాలని కోరుతున్నారు.

మాడ్గుల మండలంలో ..

మాడ్గుల : మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. ఈ సర్వేలో ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లకు వెళ్లి వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సర్వేను మండల అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మాడ్గుల : సమగ్ర కుటుంబ సర్వేతో పేద విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా మారినట్లు బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల శివలింగం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మాడ్గుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల శివలింగం మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఒక పూట మాత్రమే చదువు చెబుతూ మరో పూట చదువులు చెప్పకుండా ఉండటం వలన విద్యార్థుల చదువులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

మాడ్గుల :అవురుపల్లి గ్రామంలో ..

ఆమనగల్లు మున్సిపాలిటీలో ..

విగ్రహ ప్రతిష్ఠాపన పోస్టర్ ఆవిష్కరణ

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 7: షాద్‌నగర్ మున్సిపాలిటీ జానంపేట శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ఈ నెల 20న నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 18నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహించి 20న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బస్వం, శేఖర్, జమృత్‌ఖాన్, పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

కొత్తూరు : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని వైఎంతండాలో నిర్మిస్తున్న లింగ బసవేశ్వరస్వామి, హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాల ప్రజల్లో భక్తిభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, నాయకులు శేఖర్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఛట్ పూజ

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 7: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 2వ వార్డులో, పరిగిరోడ్డు సత్యనారాయణస్వామి కాలనీలో ఉత్తర భారతీయులు ఛట్ పూజా కార్యక్రమాన్ని గురువారం ఉదయం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సూర్యభగవానుడికు వివిధ పండ్లు నైవేద్యంగా సమర్పించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లతో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడుచుకోవాలన్నారు. తమ కుటుంబం, పిల్లలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుతూ ఛట్ పూజలు చేయడం సంతోషకరమన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్

ప్రపంచంలోనే సంస్కృతీసాంప్రదాయాలతో గొప్ప దేశంగా విరాజిల్లుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు, ఉత్తర భారతీయులు నర్సింహులు, శంకర్, శేఖర్, ఏజాజ్, రవి, అశోక్, రాధాకృష్ణ యాదవ్, నవీన్, శివ, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని పండుగలకు సమప్రాధాన్యం కల్పించారని మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరులో గురువారం ఛట్ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ కొత్తూరులో ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా నివసిస్తారని అన్నారు. కార్తీక మాసంలో ఆరో రోజు ఛట్ పండుగ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్ యాదవ్, శ్రీకాంత్, సిటీ కేబుల్ వెంకటేశ్, మార్వాడీ సంఘం నాయకులు, ఉత్తరాది రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

కడ్తాల్, నవంబర్ 7: సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకొని సన్మార్గంలో నడువాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన, అయ్యప్పస్వాములకు నిత్యఅన్నదానం ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, గురుస్వామి చందర్‌నాయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు అశోక్, ధనరాజ్, భీముడు, సైదులు, బిక్కు నాయక్, రాజు, మహేశ్, మల్లేశ్, శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

చెత్త.. శుద్ధి చేయరా..!

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 7: మున్సిపాలిటీలోని పలు ప్రధాన రహదారుల పక్కన చెత్త పేరుకుపోతున్నది. తట్టిఅన్నారం నుంచి మర్రిపల్లికి వెళ్లే మార్గంలో శ్మశానవాటికకు ఎదురుగా, ఆర్కేనగర్ నుంచి వనస్థలిహిల్స్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన నిత్యం చెత్త కనిపిస్తున్నది. తట్టిఅన్నారం నుంచి కుంట్లూరు వెళ్లే మార్గంలోనూ రోడ్డు పక్కనే చెత్తను తగలపెడుతున్నారు. ఫలితంగా వాహనదారులకు కంపు కొడుతున్నది. మున్సిపల్ అధికారులు స్పందించి చెత్త ఇక్కట్లను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

మొయినాబాద్, నవంబర్ 7: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని, కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలోని రాణే ఇంజిన్‌వాల్వ్స్‌లో ప్రభుత్వ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల జరుగగా, బీఎంఎస్ విజయం సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా చట్టాలను కాలరాస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని అమలు చేసి రూ.25 వేలు ఇవ్వాలని తెలిపారు. బీఎంఎస్ కార్యకవర్గ సభ్యులు శ్రీనివాస్, ఎన్ వెంకటేశ్వర్‌రావు, పవన్‌కుమార్, శ్రీరాములు, బాలరాజు, కార్మికులు పాల్గొన్నారు.

కంపెనీ వద్ద సంబురాలు జరుపుకొంటున్న కార్మికులు

పుస్తెమట్టెలు అందజేత

చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ గ్రామానికి చెందిన కావలి జయమ్మ, శేఖరయ్య కుమార్తె అనూష వివాహానికి గురువారం పుస్తెమట్టెలు అందజేశారు.

- చేవెళ్ల రూరల్, నవంబర్ 7

11 నుంచి జోనల్‌స్థాయి క్రీడాఉత్సవాలు

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 7 : ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గ్రామశివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో ఈ నెల 11 నుంచి జోనల్ స్థాయి క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ విద్యులత తెలిపారు. ఈ పోటీలను 5రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 13 పాఠశాలలకు చెందిన 1400మంది విద్యార్థులు, సిబ్బంది, అధికారులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల

పరిశీలన

మంచాల, నవంబర్ 7: మండల పరిధిలోని చీదేడు గ్రామంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ. 18లక్షలతో గ్రామంలోని వార్డుల్లో చేపట్టే సీసీరోడ్డు పనులను గురువారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమాకాంత్‌రెడ్డితో పాటు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డులతో పాటు భూగర్భ డ్రైనేజీ పనులను ఇప్పటివరకు 80శాతం వరకు పూర్తి చేశామని, మిగిలిన వార్డుల్లో కూడా సమస్యలు పరిష్కరించేందుకే ఎమ్మెల్యే ప్రత్యేక నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈ అబ్బాస్, ఏఈ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, యాదయ్య, డీజే అనిల్, శ్రీకాంత్, బుగ్గయ్య, మధు, నరేశ్, మహేశ్, అచ్చయ్య, లింగం పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

కడ్తాల్, నవంబర్ 7: మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న అన్నారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లులు అందలేదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బిల్లుల కంటే అదనంగా తాము చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. గుడ్లకు సంబంధించిన బిల్లులు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అధికారంలోకి రాగానే కార్మికుల వేతనాన్ని రూ.10 వేలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మరచిపోయిందన్నారు. ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి, కోశాధికారి మంజుల, అంజమ్మ, నాగమణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్

యాచారం, నవంబర్7: మండలంలోని మాల్ గ్రామానికి చెందిన మత్స్యకారుల కుటుంబానికి చెందిన కందనమోని శోభ అనారోగ్యంతో మరణించింది. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనువాస్ గురువారం రూ.5000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే మండలంలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన మడిపోజు మహేందర్ అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణ రూ.5,000, కె.కృష్ణయ్య రూ.15000 ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.